**<u>COULD</u> ను ఈ క్రింది సందర్భాలలో వాడుతారు .**

I. <u>ABILITY IN THE PAST</u>(గతంలో మన సామర్ధ్యాన్ని తెలుపు సందర్భంలో).

I could meet you yesterday.

నిన్న నేను నిన్ను కలుసుకోగలిగాను.

I could not meet you yesterday.

నిన్న నేను నిన్ను కలుసుకోలేకపోయాను.

II. <u>POLITE REQUESTS</u>.

Could you switch off the TV?

కొంచెం టీవీ కట్టేస్తారా?

Could you give me a cup of tea?

నాకు ఒక కప్పు టీ ఇస్తారా?

**<u>WOULD</u>** ను Indirect speech లో వాడుతారు.

I. Direct speech: He said,"I will buy a car".
అతను అన్నాడు ,"నేను కారు కొంటాను" .

Indirect speech: He said that he would buy a car.
అతను తాను కారు కొంటానని చెప్పాడు.

II. Polite requests లో వాడుతారు.

1) Would you close the door,please?

కొంచెం తలుపు వేస్తారా?

2) Would you lend me your book for a day?

ఒక రోజుకు మీ పుస్తకం ఇస్తారా?

III. గతంలో అలవాటుగా చేసినపనులకు ( Habitual actions in the past) వాడుతారు.

1) When Mahesh was a student he would study for ten hours a day.

మహేష్ విద్యార్థిగా ఉన్నప్పుడు రోజుకు పది గంటలు చదివేవాడు.

3) My father would tell me stories every night.

మా నాన్న నాకు ప్రతిరాత్రి కథలు చెప్పేవాడు.

IV. Second and third conditional sentences లో వాడుతారు.

1) If I were a bird, I would fly in the sky.
   నేను పక్షిని అయితే ,ఆకాశంలో ఎగురుతాను.
2) If I were the Prime Minister of India, I would eradicate the corruption.
   నేను భారత ప్రధాన మంత్రిని అయితే,అవినీతిని నిర్మూలిస్తాను.
3) If he had a lot of money ,he would help the poor.
   అతని వద్ద ఎక్కువ డబ్బు ఉంటే,అతడు పేదలకు సాయం చేస్తాడు .
4) If I had gone to Hyderabad ,I would have seen the Charminar.
   నేను హైదరాబాద్ కు వెళ్లి ఉంటె,చార్మినార్ ను చూసి ఉండేవాడిని .
5) If you had studied well, you would have passed the examination.
   నీవు బాగా చదివి ఉంటే నీవు పరీక్ష పాసై ఉండేవాడివి.

V. కోరికను/ఇష్టాన్ని తెలియజేయుటకు వాడుతారు.

1) I would like to come to your house.

   నేను మీ ఇంటికి రావాలనుకుంటున్నాను.

2) I would like to tell you one thing.

   నేను మీకు ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.

**SHOULD** ను ఆజ్ఞ ఇవ్వడానికి,విధిగా చేయాల్సిన పనికి,అవసరం తెలిపేందుకు వాడుతాం.

1) You should be here at 10 o'clock every day.

   నువ్విక్కడ రోజు 10 గంటలకు ఉండాలి.(ఆజ్ఞ)

2) I should stay at office from 10 a.m. – 6 p.m.

   10 నుంచి 6 వరకు నేను ఆఫీసులో ఉండాలి.(విధిగా చేయాల్సిన పని)

3) I should start now or I will miss the train.

   నేనిప్పుడు బయలుదేరాలి ,లేకుంటే ట్రైన్ తప్పి పోతుంది .(అవసరం)